
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

శుక్రవారం 26 జనవరి 2024


# జాతర ఉత్సవాలలో...

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలం, ఉప్పరపల్లి తాండలో శ్రీ మోతి మాత అమ్మవారి 29వ జాతర ఉత్సవాలను గురువారం మంత్రి వైభవంగా, సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ మోతిమాత దీవెనలు ఈ ప్రాంత ప్రజలకు ఉండాలని ప్రార్థించారు. సేవాలాల్ మహరాజ్ బోధనలను మంత్రి కీర్తించారు. శ్రీ మోతిమాత అమ్మవారి దేవాలయం అభివృఎద్ధికి కృాఎషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ ప్రాంత అభివృఎద్ధి కి పూర్తి సహకారం అందిస్తామన్నారు.

వివరాలు 6లో

## సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



-పాల్గొన్న బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ వులిమామిడి రాజు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : నేటి దినపత్రిక సూర్య 2024వ సంవత్సర నూతన క్యాలెండర్ ను ఈరోజు గురువారం సంగారెడ్డి జిల్లా బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ వులిమామిడి రాజు తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా ప్రజల పక్షాన పత్రికా రంగంలో సేవలు అందిస్తున్న సూర్య దినపత్రిక లైన్ బాగుందని ఆ పత్రిక యాజమాన్యాన్నిఆయన అభినందించారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల సమస్యలు వెలికితీయడంలో పత్రికలు మరియు ప్రసార మాధ్యమాలు ముఖ్య భూమిక పోషిస్తున్నాయని ఆయన అన్నారు. సూర్య దినపత్రికను ఆవిష్కరించినందుకుగాను ఆయనకు పట్టణ మండల ప్రాత్రిక విలేకరులు ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

# ఓటు హక్కు... అందరికీ సమానం

- భారత రాజ్యాంగం చాలా గొప్పది,
- భారత రాజ్యాంగం ద్వారానే భారత ఎన్నికల సంఘం ఏర్పాటు,
- ప్రజా స్వామ్యంను కాపాడవలసిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది,
- ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది- బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలి,
- పోలింగ్ డే ను పండుగలా నిర్వహించాలి,
- రాష్ట్రం లో పోలింగ్ నమోదు లో ద్వితీయ స్థానం,
- ఓటరు నమోదు లో బిఎల్ఓ ల సేవలు బేష్,

: జిల్లా కలెక్టర్ రాజర్షి షా .



వివరాలు 6లో

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి..!

## : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తారని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం స్టేట్ బ్యాంక్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) లో భాగంగా సంగారెడ్డి లోని స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ లో శిక్షణ పొందిన 50 మంది మహిళలకు కలెక్టర్ కుట్టు మిషన్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ సె టీ( ఎస్బిఐ ఏసిటిఐ) లో ఇస్తున్న శిక్షణలు మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. శిక్షణ సంస్థ కమిట్మెంట్తో శిక్షణ ఇచ్చినట్లయితే శిక్షణ ఫలవంతం అవుతుందన్నారు. మహిళలలో ఎంతో శక్తి, ఓపిక ఉంటుందని, ఏ సమస్య వచ్చినా ముందడుగు వేయాలని సూచించారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని , కుటుంబ ప్రోత్సాహం లభించినా, లభించ కున్నా వ్యక్తిగత అభివృఎద్ధి చెందాలని, అప్పుడే ఆత్మవిశ్వాసం ఉంటుందని కలెక్టర్ అన్నారు.

వివరాలు 6లో




# రఘునందన్ మాటలు జాగ్రత్త

- కాంగ్రెసోళ్లు మాటలు కాదు చేతల్లో చూపించాలి.
- మంత్రిని కలిసినా నీళ్లు విడుదల చేయట్లేదు.
- అభివృద్ధి కోసం సీఎం ను కలిస్తే తప్పేంది.
- అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్ : తొగుట: దుబ్బాక ఎన్నికల్లో బొక్క బోర్లా పడ్డ రఘునందన్ రావు కు ఇంకా జ్ఞానోదయం కాలేదని, ఇష్టా రీతిగా మాట్లాడితే సహించేది లేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు.. తొగుట మండలంలో పలు అభివృాఎద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే పెద్ద మసాన్ పల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడారు..నాడు తెలంగాణ ఉద్యమంలో, నేడు తెలంగాణ అభివృాఎద్ధి లో కీలక పాత్ర పోషించిన ఓటమి ఎరుగని నేత హరీశ్ రావు పై రఘునందన్ రావు ప్రేలాపణలు చేయడం తగవన్నారు..ఎమ్మెల్యే గా అత్తెసరు మెజారిటీ తో గెలిచిన రఘునందన్ రావు ఎన్నికల హామీల్లో ఒక్క పనైనా చేసారా అని ప్రశ్నించారు. .నేను ఎంపీ గా ఉన్న సమయంలో ఎం చేశానో, ఎం మాట్లాడానో తెలుసుకొని మాట్లాడాలన్నారు..తెలంగాణ కు రావాల్సిన నిధుల గురుంచి, అభివృాఎద్ధి గురించి బీజేపీ ఎంపీ ల కన్నా ఎక్కువే మాట్లాడటం జరిగిందన్నారు..మెదక్ పార్లమెంటు పరిధిలో జాతీయ రహదారుల అభివృాఎద్ధి, అండర్ పాసింగ్ బ్రిడ్జి లు, ఫ్లై ఓవర్లు, రైల్వే లైన్లు, కేంద్రీయ విద్యాలయం లను తీసుకురావడం జరిగిందన్నారు..సీఎం ను కలవడమే పాపం అన్నట్లు మాట్లాడుతున్నారని, సీఎం కాంగ్రెస్ పార్టీ కా, లేక రాష్ట్రానికా తెలుసుకోవాలన్నారు..ప్రజలకు ఇచ్చిన హామీల కోసం బరాబరి సీఎం ను, మంత్రులను కలవడం జరుగుతుందన్నారు..సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి మోదీ ని కలిసినప్పుడు నేడు మాట్లాడుతున్న నోళ్లు మూసుకు పోయాయా అని ఆయన ప్రశ్నించారు..ఉమ్మడి మెదక్ జిల్లా తెలంగాణ ఉద్యమానికి గడ్డ అని, ఎంపీ ఎన్నికల్లో సైతం ఇక్కడ గులాబీ జెండా రెపరెపలాడుతుందని, రఘునందన్ రావుకు మరోసారి ఎన్నికల్లో కాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు..

### ఫోన్ చేస్తే నీళ్లు పారేవి

దుబ్బాక లో ఎకరా పొలం ఎండిపోకుండా తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దుబ్బాక ఆయన డిమాండ్ చేశారు.... మాటల్లో కాకుండా చేతల్లో అభివృాఎద్ధి చేసి చూపెట్టాలని కాంగ్రెస్ నాయకులను ఆయన కోరారు.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుణ్యమా ఈ ప్రాంతంలో మల్లన్న సాగర్, కొండ పోచమ్మ ప్రాజెక్టు నిర్మాణం చేయడంతో ఈ ప్రాంతంలో సాగునీటి కష్టాలు పోయాయన్నారు. మల్లన్న సాగర్ నుండి కూడవెల్లి వాగు లోకి నీటిని విడుదల చేస్తారని యాసంగిలో పెద్ద ఎత్తున పంట సాగు చేయడం జరిగిందని ఆయన తెలిపారు..గతంలో ఎప్పటికి కూడవెల్లి
నిండుగా పారేదన్నారు.. గతంలో ఒక్క ఫోన్ కాల్ చేస్తే మల్లన్న సాగర్ జలాలు కూడవెల్లి వాగులో పారేవన్నారు.. వాగు లోకి మల్లన్న సాగర్ నీటిని విడుదల చేయాలని సంబందిత మంత్రిని కలిసి విజ్ఞప్తి చేసినా ఇంత వరకు నీటిని విడుదల చేయక పోవడం శోచనీయమన్నారు..వెంటనే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని అడుకోవలన్నారు.

### అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

మండలంలోని జప్తి లింగారెడ్డిపల్లి లో గ్రామ పంచాయతీ భవనం, లింగంపేట లో వాటర్ ప్లాంట్, ఎల్లారెడ్డి పేట లో గ్రామ పంచాయతీ భవనం, పెద్ద మసాన్ పల్లి లో గ్రామ పంచాయతీ, వాటర్ ట్యాంక్, రైతు వేదిక భవనాలను, వర్ధరాజ్ పల్లి లో గ్రామ పంచాయతీ భవనం, ముదిరాజ్ సంఘం భవనాల కు ప్రారంభోత్సవం, గౌడ సంఘం,
గుడికందులలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, గౌడ సంఘం, మురికి కాలువల నిర్మాణాలకు శంఖుస్థాపన తదితర అభివృాఎద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఎల్లారెడ్డి పేట పోచమ్మ, పెద్ద మసాన్ పల్లి ఎల్లమ్మ,వర్ధరాజ్ పల్లి ఎల్లమ్మ, గుడికందులలో ఎల్లమ్మ, భైరవ స్వామి దేవాలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వర్ధరాజ్ పల్లిలో ఇటీవల మరణించిన గోవర్ధన్ రెడ్డి, సంతోష్ రెడ్డి కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థికసహాయం అందించారు..గుడికందుల జిల్లా పరిషత్ పాఠశాలలో వాలీబాల్ ఫైనల్ పోటీని ప్రారంభించారు. కిచెన్ షేడ్ పనులను పూర్తి చేయాలని, తనవంతు సహకారాన్ని అందిస్తామన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై ర్యాలీ తీస్తూ ప్రజలకు అవగాహన



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో గురువారం నాడు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం నుండి చర్చి వరకు తిరిగి అంబేద్కర్ విగ్రహం వరకు అధికారులు,విద్యార్థులు ర్యాలీ తీస్తూ ఓటు హక్కు మన జన్మహక్కు, అందరూ తప్పకుండా ఓటు వేయాలని నినాదాలు చేస్తూ, కరపత్రాలను అందించి ప్రజలకు అవగాహన కలిపించారు,ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులకు ఓటు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ యొక్క కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్,ఆర్ఐ లు రాంచందర్, ప్రభాకర్ మరియు కార్యాలయ సిబ్బంది,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు ఒక ఆయుధం లాంటిది

– తాసిల్దార్ దివ్య



రాయపోల్, మేజర్ న్యూస్:18 సంవత్సరాల వయసు కలిగిన ప్రతి ఒక్క యువత, యువకులు ఓటు హక్కుని నమోదు చేసుకోవాలని రాయపోల్ తహశీల్దార్ దివ్య అన్నారు. గ్రామాలలో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని గురువారం రాయపోల్ మండల కేంద్రంలో ఓటు హక్కు అవగాహన కల్పించారు.ఓటు వజ్ర ఆయుధం లాంటిదని భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయాలు సాధనకు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1956 జనవరి 26 తర్వాత భారత దేశంలో ప్రజాస్వామ్యం ఏర్పడిందన్నారు . అనంతరం వృాఎద్ధులకు శాలువాతో సత్కరించారు. అందరూ స్వచ్ఛందంగా ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఐ భాను ప్రకాష్, పంచాయతి కార్యదర్శి శివకుమార్, అంగన్ వాడి టీచర్లు గల్వరేఖ, పద్మ గ్రామాస్తులు పాల్గొన్నారు.

# భారతదేశం శక్తివంతమైన ప్రజాస్వామ్యం

: ప్రొఫెసర్ ఎస్.డి రావు



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; భారతదేశం శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశమని, చట్టబద్ధ పాలన, రాజ్యాంగ ఆధిపత్యం, నిష్పాక్షిక, అందుబాటులో ఉండే న్యాయ వ్యవస్థ వంటి ప్రధాన స్తంభాలపై నిలిచిన రాజ్యాంగం దాని సొంతమని నల్సార్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ శ్రీకృాఎష్ణదేవరావు చెప్పారు. భారత గణతంత్ర దినోత్సవంలో భాగంగా, 'రాజ్యాంగం, సామాన్యుడిపై దాని ప్రభాతరే అంశంపై గురువారం ఆయన గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సెన్సెస్ (జీఎస్హెచ్ఎస్)లో ఆతిథ్య ఉపన్యాసం చేశారు. రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడూ చదవాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెబుతూ, ముందుగా రాజ్యాంగాన్ని ఆకళింపు చేసుకుని, అందులో పొందుపరచిన ప్రాథమిక హక్కులు, నిర్దేశక సూత్రాలను అర్థం చేసుకుని, మనదైన ఒక అభిప్రాయానికి రావొచ్చని ప్రొఫెసర్ రావు సూచించారు. సామాన్య పౌరులు న్యాయస్థానాలను ఆశ్రయించడానికి, వారి ఫిర్యాదులను పరిష్కరించడానికి ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పీఐఎల్) యొక్క ప్రాముఖ్యతను వివరించారు.భారత రాజ్యాంగం ఏడు ఆలోచనలు, లక్ష్యాలు, రాజ్యాంగ రూపకల్పన, ప్రవేశిక, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక విధులు, రాజ్యాంగ మార్పుల గురించి ఆయన విడమరిచి చెప్పారు. భారత రాజ్యాంగం సజీవ పత్రమని, స్వాతంత్ర్య పోరాట విలువలను ప్రతిబింబిస్తూ న్యాయమెన్థ, స్వేచ్ఛాయుత సమాజాన్ని సృాఎష్టించేందుకు కృాఎషి చేస్తోందన్నారు. కేశవానంద భారతి, మేనకా గాంధీ, అయోధ్య తీర్పు వంటి పలు మెల్డురాళ్ల వంటి కేసులను ఉటంకిస్తూ, న్యాయవ్యవస్థ, సమాఖ్యవాదం, భారత రాజ్యాంగ పరిణామాలను డాక్టర్ శ్రీకృాఎష్ణదేవరావు వివరించారు. రాజ్యాంగం యొక్క డెన్డమిక స్వభావాన్ని, సామాజిక-రాజకీయ, ఆర్థిక సందర్భాలలో దానిని అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతలను ఆయన నొక్కిచెప్పారు. దీనితోపాటు, రాబోయే సంవత్సరాలలో ఉన్నత విద్య, అంతర్జాతీయకరణ, విద్యారంగాన్ని రూపొందించ డంలో సాంకేతికత పాత్ర, భవిష్యత్తులో సంభవించనున్న మార్పులను ఏకరువు పెట్టారు. గీతం గ్రంథాలయం ఉంచమని సూచిస్తూ, రాజ్యాంగ ప్రతులను ప్రొఫెసర్ శ్రీకృాఎష్ణదేవరావు విరాళంగా ఇచ్చారు.పొలిటికల్ సెన్సు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జీఎస్హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ జి.జోస్ స్వాతోపన్యాసం చేసి, అతిథిని సత్కరించారు. రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడూ చదవాల్సిన ఆవశ్యకత, భారత రాజ్యాంగం పరిణామం, భారతదేశంలో విద్య, దాని భవిష్యత్తు వంటి పలు అంశాలను సృాఎజిస్తూ సాగిన ఆలోచనాత్మక ప్రసంగం విద్యార్థులు, అధ్యాపకులందరినీ ఆకట్టుకుంది.

## ఆదర్శ పాఠశాల కళాశాలలో...

## విద్యార్థినివిద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన




రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులు విద్యార్థినివిద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అంతకు ముందు ప్రిన్సిపాల్ రజిని కుమారి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు చేసుకోవాలని,తెలియని వారికి ఓటు విలువ గురించి చెప్పి ఓటర్ గా నమోదు చేయించాలని,ఓటర్ గా నమోదు చేసుకోవడమే కాకుండా ఓటును నిజాయితీగా వేసి మంచి నాయకుడిని ఎన్నికొని ప్రజాస్వామ్య పరిరక్షణకు కృాఎషి చేయాలని చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, ఉపాధ్యాయులు సబితా,బసమ్మ,నవనీత,శ్వేతా పద్మాజ, సాయిశ్రీ, సంధ్యారాణి,స్వప్న, మమత,జ్యోతి, లలిత, యున్నిస్, విజయ్ కుమార్,శివశంకర్, సతీష్ విద్యార్థినివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి తిప్పలు...

-ఒకరి భూమి మరొకరికి బదిలి అయిన వైనం

- తీవ్ర ఆందోళనకు గురవుతున్న అసలు పట్టాదారు

-ఎమ్మెల్యే స్పందించి న్యాయం చేయాలని రైతు విజ్ఞప్తి



బెజ్జంకి,సూర్యన్యూస్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ధరణి'పోర్టల్ వల్ల నిరుపేద రైతులకు తిప్పలు తప్పడం లేదు.ఒక రైతు భూమి మరొక రైతు పేరునా బదిలి అవ్వడంతో బాధిత రైతు దంపతులు కన్నీరుమున్నీరవుతున్నారు.గత రెండేండ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన సమస్య పరిష్కారం కావడం లేదని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు అసలు పట్టాదారు రైతు.మండల పరిధిలోని దాచారం గ్రామ శివారులోని సర్వే నంబర్ 229/బీ యందు సుమారు 0.36 గుంటలు,362/బీ యందు సుమారు 0.27 గుంటలు భూమిని పెద్ది లక్ష్మి వద్ద నుండి రూ.1,60,000 ధరకు దయ్యాల బీరయ్య 2013,మార్చి 2న కొనుగోలు చేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు.భూముల సంరక్షణకు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ధరణి పోర్టల్ యందు సర్వే నంబర్ 229/బీ యందు ఉన్న సుమారు 0.36 గుంటల భూమి స్థానిక అమరగొండ రాజు పేరునా బదిలీ అయింది.రైతు దయ్యాల బీరయ్య తన కూతురి వివాహనికి భూమిని విక్రయించడానికి యత్నించగా తన భూమి మరొకరి పేరునా బదిలైనట్టు తెలియడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యాడు.తన భూమి బదిలీ అయిన రైతు అమరగొండ రాజును మా భూమిని యథావిధిగా అందించాలని ప్రాదేయపడిన కనికరించకుండా తన భూమిని అక్రమంగా పట్టా చేయించుకోవాడానికి యత్నిస్తున్నాడని బాధిత రైతు దంపతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే స్పందించి అధికారులతో క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ భూమిని తమకు బదిలీ చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేయగా సదరు రైతు కనికరించకుండా అధికార పార్టీ నాయకుడినని ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకొండి అంటూ నేను భూమి మీకు చేయనని మా భూమి బదిలీ అయిన రైతు అమరగొండ రాజు మాట్లాడుతూ ఆందోళనకు గురిచేస్తున్నాడని.మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి నిరుపేద రైతు కుటుంబమైన మాకు న్యాయం చేయాలి.

–దయ్యాల సుగుణ బీరయ్య,బాధిత రైతు దంపతులు,దాచారం.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కులను పంపిణి చేసిన అసిస్టెంట్ మేనేజర్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సింగీతం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ లో బుధవారం నాడు బాధిత కుటుంబాలకు మంజూరైన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కులను పంపిణి చేయడం జరిగింది,వివరాల్లోకి వెళ్తే హస్నాబాద్ గ్రామానికి చెందిన ధన్నారం సంగమేశ్వర్ మరియు మామిడిపల్లి గ్రామానికి చెందిన గుమ్మడి తుక్కయ్య ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో సింగీతం బ్రాంచ్ లో 436/- రూపాయలతో ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా ఇన్సూరెన్స్ పాలసీ చేయించుకున్నారు,కాగా వారు కొద్ది రోజుల క్రితం మరణించడం జరిగింది, దింతో నామినీలుగా ఉన్న సంగమేశ్వర్ భార్య నాగరాణి మరియు తుక్కయ్య భార్య వుష్పాలత కు మంజూరైన చెరో 2,00,000/-రూపాయల చెక్కులను సింగీతం బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ విజయ్ కుమార్ వారికి అందించడం జరిగింది, ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ బ్యాంక్ లో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ తప్పకుండా ఇన్సూరెన్స్ పాలసీని చేయించుకోవాలని, ఇన్సూరెన్స్ చేయించుకుంటే జరగరనిది ఏదైనా జరిగి ఖాతాదారుడు మరణిస్తే వారి వారి కుటుంబాలకు ఈ డబ్బులు ఎంతో ఆసరాగా ఉపయోగపడతాయని ప్రజలకు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీరామ్, రవితేజ, ఫీల్డ్ ఆఫీసర్ రంజిత్ కుమార్ , క్యాషియర్ ప్రశాంత్ బాబు, ఐరిక్స్ రీజినల్ హెడ్ సంజీవ్, సీసీ లు రమేష్,శివ్వయ్య,బ్యాంకు మిత్ర లక్ష్మి మరియు రుక్మిణి తదితరులు పాల్గొన్నారు

# 31న గద్దర్ విగ్రహావిష్కరణ

- వాల్ పోస్టర్, కరపత్రం ఆవిష్కరణ
- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహ
- విలేకరుల సమావేశంలో ప్రజా యుద్ధనౌక, గద్దర్ గళం వ్యవస్థాపక అధ్యక్షులు కొల్లూరి సత్తయ్య, తెల్లాపూర్ కౌన్సిలర్ కొల్లూరి భరత్



రామచంద్రపురం: మేజర్ న్యూస్ : జనవరి 31న ప్రజాయుద్ధ నౌక, దివంగత గద్దర్ జయంతి సందర్భంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ చౌరస్తాలో గద్దర్ విగ్రహావిష్కరణ చేపడుతున్నట్లు ప్రజా యుద్ధనౌక, గద్దర్ గళం వ్యవస్థాపక అధ్యక్షులు కొల్లూరి సత్తయ్య, తెల్లాపూర్ కౌన్సిలర్ కొల్లూరి భరత్ లు తెలిపారు. గురువారం తెల్లాపూర్ గ్రామంలో ప్రజా యుద్ధనౌక, గద్దర్ గళం వ్యవస్థాపక అధ్యక్షులు కొల్లూరి సత్తయ్య, తెల్లాపూర్ కౌన్సిలర్ కొల్లూరి భరత్ ల ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి దివంగత గద్దర్ విగ్రహావిష్కరణకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 31న గద్దర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లతోపాటు ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ ప్రజలతో దివంగత గద్దర్ కు అవినాభావ సంబంధాలు ఉండేవని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయగలరని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, బిఎస్పి నాయకులు బాలయ్య, పిఎసిఎస్ చైర్మన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, రచయిత, కవి పసునూరి రవీందర్, కాంగ్రెస్ నాయకులు అరుణ్ గౌడ్, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# ఓటు ఒక ఆయుధం లాంటిది

: ఆందోల్ ఆర్డీవో పాండు



అందోల్ మేజర్ న్యూస్ : 18 సంవత్సరాల వయసు కలిగిన ప్రతి ఒక్క యువత, యువకులు ఓటు హక్కుని నమోదు చేసుకోవాలని ఆందోల్ ఆర్డీవో పాండు అన్నారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జోగిపేట పట్టణంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేయించుకోవలని, ఓటు హక్కు అవగాహన కల్పించారు.ఓటు వజ్ర ఆయుధం లాంటిదని భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయాలు సాధనకు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. 1956 జనవరి 26 తర్వాత భారత దేశంలో ప్రజాస్వామ్యం ఏర్పడిందన్నారు . ఈ కార్యక్రమంలో ఆందోల్ తహసిల్దార్ అంథోని, డిప్యూటీ తాసిల్దార్ మధుకర్ రెడ్డి, ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మా గ్రామం మీదుగా ఎలాంటి రహదారి వద్దు

– సర్వే అధికారులను అడ్డుకున్న చిన్నగుండవెల్లి గ్రామస్తులు



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: మండల పరిధిలోని చిన్న గుండవెల్లి గ్రామంలో రహదారి నిర్మాణానికి భూ సర్వే చేసేందుకు వచ్చిన అధికారులను, స్థానికులు అడ్డుకున్నారు.గురువారం గ్రామం రైతులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, అధికారులను గ్రామపంచాయతీకి పిలిపించి నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రామం మీదుగా మల్లన్న సాగర్ కెనాల్ ( అండర్ గ్రౌండ్ ) నిర్మాణం జరిగిందని, సోలార్ హై టెన్షన్ విద్యుత్ స్తంభాలు వేశారని దాంతో వ్యవసాయం చేసుకునే రైతులకు అనేక ఇబ్బందులు మధ్య వ్యవసాయం చేయాల్సి వస్తుందని రైతులు వాపోయారు. ఇదే గ్రామం మీదుగా ఇప్పుడు రహదారి నిర్మిస్తామంటే గ్రామం మొత్తానికి నష్టం జరుగుతుందని వెల్లడించారు. తమ గ్రామం మీదుగా ఎలాంటి రహదారులు నిర్మించొద్దంటూ గ్రామపంచాయతీ వద్ద తీర్మానం చేసి అధికారులకు అప్పగించారు సర్వే అధికారి కృూఎష్ణమూర్తి మాట్లాడుతూ రైతుల అభిప్రాయాన్ని ప్రభుత్వం దృూఎష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## అయోధ్యలో రామ మందిరం నిర్మాణంతో ఎన్నో సంవత్సరాల కల సాకారం అయింది

### అఖిలభారత సాధువు సంతుల రాష్ట్ర ప్రతినిధి సంగ్రామ్ మహారాజ్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : అయోధ్యలో భవ్యమైన రామ మందిరం నిర్మాణం బాలరాముడు ప్రాణ ప్రతిష్ట చేపట్టడంతో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న భారతీయుల కల నెరవేరిందని అఖిలభారత సాధువు సంతుల రాష్ట్ర ప్రతినిధి సంగ్రామ్ మహారాజ్ అన్నారు.. అయోధ్యలో శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని తిరిగి కొండాపూర్ కు వెళ్తున్న సంగ్రామ్ మహారాజ్.. దేవి దాస్ మహారాజ్ లను గురువారం పెద్ద శంకరంపేటలో గాయత్రి ఆలయం నుండి రేణుక ఎల్లమ్మ దేవాలయం వైపు ఇందు సంఘాల నాయకులు భారీ ఊరేగింపుతో తీసుకువచ్చారు.. అనంతరం ఆలయంలో స్వామీజీకి పాదపూజ.. పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలువునిచ్చారు.. మన సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ ..మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్.. ఎంపిటిసి దత్తు .. హిందూ సంఘాల బాధ్యులు సీతారామారావు సతీష్ గౌడ్ శ్రావణ్ కృష్ణమూర్తి .. సర్వేశ్వర్. రవివర్మ.. వీరప్ప.. శైలేష్ .. సంతోష్.. అనిల్.. రాము.. అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు..

## హర్టెక్స్ పరిశ్రమ కార్మికులకు చెక్కులు పంపిణీ చేసిన లేబర్ కమిషనర్



జిన్నారం మేజర్ న్యూస్:ఐడిఏ బొల్లారం పారిశ్రామికవాడలోని హర్టెక్స్ రబ్బరు పరిశ్రమ యాజమాన్యం కార్మికులకు కనీస వేతనాలను ఇవ్వడం లేదంటూ రాష్ట్ర కార్మిక నాయకులు, రాములు నాయక్ (మాజీ ఎమ్మెల్సీ),వి.వర్రప్రసాద్ రెడ్డిలు జాయింట్ లేబర్ కమిషనర్ కి ఫిర్యాదు చేశారు.వెంటనే స్పందించిన జాయింట్ లేబర్ కమిషనర్ చతుర్వేది, రవీందర్ రెడ్డి'లు యజమాన్యంతో మాట్లాడి కార్మికులకు న్యాయం చేశారు.ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వారు పాల్గొని పరిశ్రమకు చెందిన 40 మంది కార్మికులకు తొమ్మిది లక్షల రూపాయల(9,00,000/-) చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్మికులకు సంబంధించిన లేబర్ కమిషనర్'కు ఇతర అధికారులకు కార్మిక నాయకులు వి.వర్రప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.ఎస్ కార్మిక నాయకులు రియాజ్ , హర్టెక్స్ కంపెనీ కార్మిక యూనియన్ నాయకులు లఖన్ సింగ్ , ఉద్యానంద్, ఉమాకాంత్ , సునీల్ సింగ్, జితేందేర్ యాదవ్, సతీష్ సింగ్, ధర్మేందర్ యాదవ్, శ్రీరామ్ తివారీ, అఖిలపక్ష నాయకులు, కార్మికులు, మున్సిపల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ జంటకి వారి తల్లిదండ్రులను ఒప్పించి వివాహం జరిపించిన కాంగ్రెస్

### కౌన్సిలర్ వుల్లగుర్ల సంతోషా లక్ష్మారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలో లక్ష్మీ నగర్ లొ నివాసం ఉంటున్న చెక్కా రాజు23,సాధన 22 గత ఐదు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు.వీరి తల్లిదండ్రులు వీరి ప్రేమ ను అంగీకరించక పోవడం తో బొల్లారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు వుల్లగూర్ల లక్ష్మారెడ్డి,15వ వార్డు కౌన్సిలర్ వుల్లగూర్ల సంతోష రెడ్డి గార్లు వీరిరువురి తల్లిదండ్రులు ను ఒప్పించి, పెద్దల సమక్షంలో ఇరువురికి ప్రేమ వివాహం జరిపించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ దంపతులు మాట్లాడుతూ ఓ ప్రేమ జంట కి వారి తల్లిదండ్రులను ఒప్పించి వివాహం జరిపించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.వీరికి ఏ కష్టం వచ్చినా తమ అండదండలు ఎప్పుడూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మురళి, సురేందర్ రెడ్డి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఐఎస్ స్టాండర్డ్స్ క్లబ్ ప్రారంభం

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; గవర్నమెంట్ పాలిటెక్నిక్ సంగారెడ్డిలో గురువారం బిఐఎస్ స్టాండర్డ్స్ క్లబ్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా బిఐఎస్ స్టాండర్డ్ ప్రొమోషన్ ఆఫీసర్ అభిసాయి మాట్లాడుతూ విద్యార్థులకు ఐఎస్ఐ మార్కు యొక్క ఆవశ్యకతను, కేర్ యాప్ మరియు బిఐఎస్ గురించి వివరించారు. బిఐఎస్ వెబ్సైట్ పై అవగాహన కల్పించారు . నగలపై ఉన్న హాల్మార్క్ మరియు పలు' వస్తువులపై ముద్రితమైన ఇండియన్ స్టాండర్డ్స్ యొక్క విశ్వసనీయత బిఐఎస్ కేర్ యాప్ మరియు బిఐఎస్ వెబ్ సైట్ ద్వారా ఏ విధంగా నిర్ధారించుకోవచ్చన్నది వివరించారు.బిఐఎస్ స్టేట్ రిసోర్స్ పర్సన్ ప్రభాకర్ విద్యార్థులకు స్టాండర్డ్ రైటింగ్ పోటీలు నిర్వహించి, నగదు బహుమతులను అందజేశారు. ఈ పోటీలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రిన్సిపాల్ డా. ఎమ్. శ్రీనివాసులు మాట్లాడుతూ,ఈలాంటి కార్యక్రమాలు పిల్లల సార్వజనిక వికాసానికి ఎంతో అవసరం అని అన్నారు.కార్యక్రమంలో జనరల్ సెక్షన్ హెచ్ ఓ డి డా. ఎస్. ఎన్. పద్మావతి, ఈసిఈ హెచ్ ఓ డి మల్లికార్జున్, ఈఈఈ కుమార్ , ఇతర అధ్యాపకులు, బిఐఎస్ మెంటర్ డా. జె.దీప్తి, హెచ్ ఓ డి ఆనంద్ పాల్గొన్నారు.



## అంబెడ్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

## 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

జిన్నారం మేజర్ న్యూస్ ; అంబెడ్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిన్నారం అంబెడ్కర్ భవనం ఎదురుగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపబడును.75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమస్త గ్రామపంచాయతీ ప్రజలకు తెలియజేయునది నేడు ఉదయం 8.00 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమము అంబెడ్కర్ భవనం ఆవరణలో జరుపబడునుకావున ఇట్టి కార్యక్రమానికి ఎమ్మార్వో,ఎంపీడీఓ,సిఐ, ఎస్సై, ప్రజాప్రతినిధులు, సర్పంచ్, ఎంపీటీసీ,ఉపసర్పంచ్, విద్యా కమిటీ చైర్మన్,ఈవో, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,అన్ని యువజన సంఘాల నాయకులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల ఉద్యోగస్తులు,వివిధ కమిటీల సభ్యులు,జిన్నారం పంచాయతీ పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు,విద్యార్థులను ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నాము. అని అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ వీర్రబహ్మేంద్రస్వామి ఆలయానికి రూ 50,000 వేల విరాళం అందించిన కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం బీసీ కాలనీ పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ మద్విరాట్ వీర్రబహ్మేంద్ర స్వామి ఆలయానికి బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి 50,000వేల రూపాయలు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ బొల్లారంలో వీర్రబహ్మేంద్ర స్వామి గుడి నిర్మిస్తున్నందుకు వారికి అభినందనలు తెలిపారు. కమిటీ సభ్యులు వి.చంద్రారెడ్డి కి కృా ఎతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భరత్ చారి, విటల్ చారి, అశోక్ చారి, విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.

## రాణే( మద్రాస్) లిమిటెడ్ ఆద్వర్యంలో

## రోడ్డు భద్రతా పై అవగాహన కార్యక్రమం



జిన్నారం మేజర్ న్యూస్:రోడ్డు భద్రతా వారోత్సవాలు పురస్కరించుకుని బొల్లారంలోని రాణే( మద్రాస్) లిమిటెడ్ పరిశ్రమ యాజమాన్యం, ఉద్యోగుల ఆద్వర్యంలో గురువారం గాంధీ విగ్రహం వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా భద్రత పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం కల్పించారు.తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు,త్రిబుల్ రైడింగ్, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరుతూ వాహన చోదకులకు చాక్లెట్లు పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్లాంట్ హెడ్ మణికందన్,హెచ్ ఆర్ డి జనరల్ మేనేజర్ సి హెచ్ మహేశ్వర రావు,సేఫ్టీ ఆఫీసర్ ఎ.చైతన్య కుమార్, సెక్యూరిటీ ఇన్చార్జి రామ్ కుమార్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 26 జనవరి 2024

# నవ యువ ఓటర్ల సమ్మేళనంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధక్షురాలు గోదావరి అంజిరెడ్డి మరియు అసెంబ్లీ ఇంచార్జ్ వులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : నవ యువ ఓటర్ల సమ్మేళన్నాన్ని పురస్కరించుకొని మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు చేపట్టిన నమో నవ యువ సమ్మేళన కార్యక్రమం ఈరోజు గురువారం సంగారెడ్డి జిల్లా వైఎంర్ ఫంక్షన్ హాల్ నందు బీజేవైఎం సంగారెడ్డి జిల్లా అధక్షులు పెరుమాండ్ల పవన్ కుమార్ అధక్షతన నిర్వహించారు. గోదావరి గారు మరియు వులిమామిడి రాజు మాట్లాడుతూ యువ ఓటర్లు అందరూ మీ యొక్క మొదటి ఓటును నరేంద్ర మోదీ గారికి వేయాలని అందరిని విజ్ఞప్తి చేయడం జరిగింది.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి గారు, అసెంబ్లీ ఇంచార్జ్ వులిమామిడి రాజు గారు, అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, జిల్లా నూతన ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావ్, బీజేవైఎం జనరల్ సెక్రటరీ రాకేష్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఋషిగారు, ముత్తిరెడ్డి బీజేవైఎం ఉపాధ్యక్షులు సందీప్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ ప్రవీణ్, కార్యవర్గ సభ్యులు శివ శంకర్ రెడ్డి, మణికంఠ, ఆదిత్య, బీజేపీ నాయకులు నక్కల శ్రీనివాస్, పిట్టల రమేష్, రాములు, సుధాకర్, పీఎంర్ యువసేన అధక్షులు కర్చర్ల హరీష్ కుమార్, అనిల్, గుణాకర్, భువన్ పటేల్, చిన్న, టి.రామన్న, వెంకట్, సోమశంకర్ మొదలగువారు పాల్గొన్నారు.

# ఉత్తమ డిఎంహెచ్ఓగా డాక్టర్ చందు నాయక్.



మెదక్ న్యూస్ ప్రతినిధి : ఉత్తమ్ జిల్లా వైద్యాధికారి(డిఎంహెచ్ఓ )గా డాక్టర్ చందు నాయక్ ఎంపికయ్యారు. గురువారం హైదరాబాద్ లోని బేగంపేట లో జరిగిన 2022-23 సంవత్సరం హెల్త్ రివ్యూ సందర్భంగా మెదక్ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు నాయక్ కు హెల్త్ సెక్రెటరీ డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తు, హెల్త్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ల చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. మెటర్నల్ హెల్త్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 5 వ ర్యాంకు, చైల్డ్ హెల్త్ మరియు ఇమ్యూనైజేషన్ లో 11వ ర్యాంకు, ఎనిమియా ముక్తా భారత్ లో 26 వ ర్యాంకు, టీబి లో ఫస్ట్ ర్యాంకు,తెలంగాణ డయాగ్నస్టిక్ లో 2వ ర్యాంకు,ఎన్సిడి లో ఫస్ట్ ర్యాంకు సాధించినందుకు గాను బెస్ట్ డిఎంహెచ్ఓ అవార్డు లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజా ప్రతినిధులు,వైద్యాధికారులు, సిబ్బంది సహకారంతో ఈ అవార్డు లభించిందన్నారు. అవార్డు తనకు మరింత బాధ్యత పెంచిందన్నారు. భవిష్యత్ లో మెదక్ జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్తామని అయన తెలిపారు. డిఎంహెచ్ఓ చందునాయక్ కు అవార్డు రావడం పట్ల జిల్లాలోని వైద్యాధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలి

**-ఎంపీపీ కొక్కుల కీర్తి**



కోహెడ మేజర్ న్యూస్ :18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు ఓటును తప్పక వినియోగించుకోవాలని ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. గురువారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు అధికారులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ తిప్పారపు జ్యోతి శ్రీకాంత్, ఎంపీటీసీ ఖమ్మం స్వరూప వెంకటేశం, తహాశీల్దార్ సురేఖ, ఎంపీడీవో మధుసూదన్, డీటీ రాజిరెడ్డి, ఎంపీవో సురేష్, కార్యదర్శి దెవేందర్‌రావు, హెచ్ఎం మహమ్మాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం

## - యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్



గజ్వేల్, మేజర్ న్యూస్; గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండ రామ్, మీర్ అమీర్ అలీ ఖాన్ లను ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ తెలిపారు. ఎమ్మెల్సీలుగా ఎంపికైన ప్రొఫెసర్ కోదండ రామ్, మీర్ అమీర్ అలీ ఖాన్ లకు అభినందనలు తెలియజేశారు. కోదండరాంని మీర్ అమీర్ అలీ ఖాన్ ని ప్రతిపాదించినందున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకి, కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలియజేశారు. వీరి పేర్లను ఆమోదించిన తెలంగాణ గవర్నర్ తమిళిసైకి కూడా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తెలంగాణ వచ్చిన పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చినాక ఉద్యమకారులకు సముచిత స్థానం గౌరవం లభించిందన్నారు. ఉద్యమాన్ని ఏకతాటిపై తెచ్చి ఎన్నో ఉద్యమాలు నడిపిన టీఎస్ జేఏసీ చైర్మన్ కోదండరామ్ ని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ప్రజాస్వామ్యానికి నాలుగవ మూల స్తంభమైన పత్రికా రంగంలో ఎన్నో సేవలు అందించిన మీర్ అమీర్ అలీ ఖాన్ ను కూడా ఎన్నుకోవడం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికనబడుతుందన్నారు. కొన్ని పార్టీలు ఉద్యమ పార్టీలు అని చెప్పుకొని రాజకీయాలు చేసినవి తప్ప ఉద్యమకారులకు గౌరవించని పార్టీలో ఓడిపోగానే మరోసారి తెలంగాణ నినాదం తెరపైకి తేవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.

# అయోధ్యకు వెళ్లి తిరిగి వచ్చిన సంగ్రామ్ మహారాజును గజములతో సత్కరించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మండల్ కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ సంగ్రామ్ మహారాజ్ 22న అయోధ్య బాల రాముని ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని తిరిగి గురువారం నారాయణఖేడ్ కు విచ్చేసిన తెలంగాణ ప్రాంత సాధువు సమితిల ప్రతినిధి కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రమ్ మహారాజ్ నీ నారాయణఖేడ్ పట్టణంలోని భవాని మాత టెంపుల్ నుండి రాజీవ్ చౌక్ వరకు బైక్ ర్యాలీతో ఆహ్వానం పలికి డిసిసి ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ గజమాలతో సత్కరించాచారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంకర్ ముదిరాజ్ సంజీవరెడ్డి కిషన్ నాయక్ నారాయణ జాదవ్ మాజీ ఎంపిటిసి రామచందర్ సంజీవ్ పటేల్ అశోక్ బజరంగ్దళ్ అధ్యక్షుడు సంతోష్ భక్తులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరులో ఓటర్ దినోత్సవ ర్యాలీ

ఓటర్ దినోత్సవ సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న తహసిల్దార్ అనిల్ కుమార్



మేజర్ న్యూస్, నంగునూర్:- జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని గురువారం నంగునూరు లో తహశీల్దార్ అనీల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఓటరు ప్రాముఖ్యతను వివరిస్తూ వివేకానంద సర్కిల్ వద్ద ప్రతిజ్ఞ చేయించారు,ఈ కార్యక్రమంలో నాయకులు దేవులపల్లి యాదగిరి, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి రవీంద్ర రెడ్డి,ఆర్ ఐ లింగం,ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దుబ్బాక మున్సిపాలిటీపై మాజీ ఎమ్మెల్యే అసత్య ప్రచారాలు మానుకోవాలి

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు దుబ్బాక మున్సిపాలిటీ పాలకవర్గంపై చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు, మరోసారి మున్సిపాలిటీపై, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై విమర్శలు చేస్తే సహించేది లేదని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నెవనిత హెచ్చరించారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో పలువురు కౌన్సిలర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బుధవారం సిద్దిపేటలో దుబ్బాక మున్సిపాలిటీకి సంబంధించి బిజెపి మూడవ వార్డు కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డికి నిధులు కేటాయించడంలో వివక్ష చూపించారని తమ పాలకవర్గంపై మాజీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తమన్నారు. ప్రస్తుత మూడవ వార్డు కౌన్సిలర్ ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకే తెలియదని, ఇటీవల చెల్లాపూర్. కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీ మైనంపల్లి హనుమంతరావు వస్తే ఈ కౌన్సిలర్ ఆయనతో కలిసి తిరిగిన విషయాన్ని మాజీ ఎమ్మెల్యే మర్చి పోయాడా అని ప్రశ్నించారు. దుబ్బాక మున్సిపాలిటీకి గతంలో టీయూఎఫ్ఐడిసి నిధులు 20 కోట్లు మాజీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో మంజూరు అయితే, తన వల్లే మంజూరు అయిందని మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. దుబ్బాకకు మూడేళ్ల పాటు ఎమ్మెల్యేగా ఉన్న రఘునందన్ రావు చేసిన అభివృాఎద్ధి ఏమీ లేదని, అందుకే గత శాసనసభ ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయారని ఎద్దేవా చేశారు. మూడో వార్డు కౌన్సిలర్ ప్రస్తుతం బిజెపిలో ఉన్నాడో లేదో తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. మరోసారి తమపై తప్పుడు ఆరోపణలు చేస్తే దుబ్బాక గడ్డపై మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావును తిరగనియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ఆస యాదగిరి, గోనెపల్లి దేవలక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు రొట్టె రాజమౌళి, గన్నె భూమ్ రెడ్డి, అధికం బాలక్షన్ గౌడ్, మూర్తి శ్రీనివాస్ రెడ్డి, గుండవెల్లి ఎల్లారెడ్డి, పడాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతర ఉత్సవాలలో పాల్గొన్న...

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

*మొదటిపేజీ తరువాయి...*

హెల్త్ సబ్ సెంటర్ కావాలన్న స్థానిక ప్రజల విజ్ఞప్తికి మంత్రి సానుకూలంగా స్పందించి తక్షణమే హెల్త్ సబ్ సెంటర్ ను మంజూరు చేసి దేవాలయ సమీపంలో శంకుస్థాపన పనులకు శ్రీకారం చుట్టారు. శ్రీ మోతి మాత ఉత్సవాలకు హాజరయ్యే భక్తుల సౌకర్యం కోసం తాగునీరు, వైద్య ఆరోగ్య సౌకర్యాలు దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ ఎంపీ సురేష్ షేట్కర్, ఆలయ కమిటీ చైర్మన్ రామ్ శెట్టి చౌహాన్, గౌరవ అధ్యక్షులు దేవిదాస్ జాదవ్, జహీరాబాద్ జడ్పిటిసి సభ్యులు నాకు శెట్టి రాథోడ్, ఇప్పలపల్లి సొసైటీ చైర్మన్ కిషన్ పవార్, స్థానిక సర్పంచ్ రాములు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి..!

*మొదటిపేజీ తరువాయి...*

శిక్షణ పొందిన మహిళలు తమకంటూ ఒక ఆదాయం వచ్చేలా వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవాలని, ఆ దిశగా అందరూ కృాఎషి చేయాలని సూచించారు.శిక్షణ పొందిన వారికి అవసరమెన రుణ సదుపాయం కల్పిస్తామని స్టేట్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రోహిత్ కుమార్ తెలిపారు జిల్లా కలెక్టర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆర్ సె టీ లో మగ్గం శిక్షణ పొందుతున్న మహిళలతో ముచ్చటించారు. మగ్గం వర్క్ పనులను పరిశీలించారు.సమావేశంలో సంగారెడ్డి స్టేట్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ సూర్య ప్రకాష్ రావు, సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, తాసిల్దార్, ఆర్ సె టీ డైరెక్టర్ వంగా రాజేంద్రప్రసాద్, శిక్షకులు శివ శంకర్, నర్సింలు, ప్రశాంతి పాల్గొన్నారు.

## ఓటును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి:

శ్రీ వైష్ణవి హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి




పటాన్ చెరు రూరల్ మెజర్ న్యూస్ ; పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామం లో శ్రీ వైష్ణవి హై స్కూల్ విద్యార్థులు గురువారం ఇస్నాపూర్ ఎక్స్ రోడ్ పరిధిలోని ఓటు హక్కు పై ఫ్లాకార్డులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. భారత దేశంలో ఓటు హక్కు ద్వారానే రాష్ట్రాన్ని దేశాన్ని పాలించే వారిని ఎన్నుకునే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు విధిగా ఓటును వేయాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునేందుకు అర్హులని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కార్యదర్శిగా శరత్..



బెజ్జంకి,సూర్యన్యూస్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మానకొండూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన శానకొండ శరత్ కుమార్ ను నియమించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కనకం కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.నియామక పత్రాన్ని గురువారం జిల్లా అధ్యక్షులు కుమారస్వామి చేతుల మీదుగా అందుకున్నట్లు శరత్ తెలిపారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులకు,రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కు శరత్ కృాఎతజ్ఞతలు తెలిపారు.

# ట్రాఫిక్ రూల్స్‌ను పాటిద్దాం, రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

– ఇంచార్జ్ డిటిఓ వి.లక్ష్మణ్



సిపిఆర్ పై అవగాహన

సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:ట్రాఫిక్ రూల్స్ ను పాటించడంతో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని,రోడ్డు భద్రత ను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని ఇంచార్జ్ డీటీఓ వి,లక్ష్మణ్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆర్ టి ఏ కార్యాలయంలో ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాల పై వాహనదారులకు అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు ట్రాఫిక్ రూల్స్ రోడ్డు ప్రమాదాల పై ఆవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత అనేది ప్రతిక్షణం ప్రతి నిమిషం ప్రతిరోజు అవసరమని, నిర్లక్ష్యం తగదని అన్నారు. వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు సీటు బెల్టు పెట్టుకోవాలని, రోడ్డు దాటేటప్పుడు సురక్షితమైన ప్రదేశాన్ని ఎంచుకోని వెళ్లాలని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించి నడపరాదని, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదన్నారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు సొంత ఖర్చులతో పుల్లూరు గ్రామానికి చెందిన 170 మంది యువతి యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ లో భాగంగా డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించారు.

నూతన లైసెన్సుదారులకు సిపిఆర్ పై అవగాహన అనుకోకుండా హార్ట్ ఎటాక్ గురై ప్రాణాపాయ స్థితిలోకి చేరుకున్న వారి ప్రాణాలను కాపాడేందుకు సిపిఆర్ ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టీవో ఆఫీస్ లో నూతనంగా లైసెన్సులు పొందిన యువతకు సిపిఆర్ పై ఈఎంటి అశోక్, నరేందర్ లు అవగాహన కల్పించారు. సిపిఆర్ ద్వారా వ్యక్తి ప్రాణాలు పోకుండా కాపాడవచ్చు, అని ప్రతి ఒక్కరు సిపిఆర్ చేసే విధానాన్ని తెలుసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం వి ఐ కవిత ,కానిస్టేబుల్ రవీందర్, జయలక్ష్మి, విక్టోరియా, హోంగార్డ్సు వెంకటేష్, అక్రమ్, నరేష్, రామేశ్వర్, పుల్లూరు గ్రామ సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, గ్రామ యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రగా తిరుమలకి బయలుదేరిన బొల్లారం వాస్తమ్యులు

జిన్నారం మేజర్ న్యూస్:3వ సారి బొల్లారం పురపాలక సంఘం నుండి తిరుమల తిరుపతికి పాదయాత్రగా కాటారం చంద్ర శేఖర్ ఆద్వర్యంలో బొల్లారం వాస్తమ్యులు గురువారం పాదయాత్ర గా బయలుదేరి వెళ్లారు.ఏడు కొండల శ్రీ వెంకటేశ్వర దర్శనార్ధం బొల్లారం పురపాలక సంఘం నుండి కాలినడకన బయల్దేరారు.ఈ కార్యక్రమంలో కాటారం శ్రీనివాస్, తరుణ్, నర్సింహా, సత్తయ్య, ధర్మారెడ్డి, రాములు , చక్రపాణి , వెంకటేష్ గౌడ్, వెంకటేష్, కుర్మయ్య 11మంది బొల్లారం లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం,హనుమాన్ ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఈ గురువారం ఉదయం బయలుదేరారు.

# ఓటు హక్కు అందరికీ సమానం

*మొదటిపేజీ తరువాయి...*

మెదక్ మేజర్ న్యూస్ పతినిధి. ; జనవరి 25 జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా గురువారం పోస్ట్ ఆఫీసు నుంచి స్థానిక కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్లు వేంకటేశ్వర్లు , ముఖ్య అతిథులుగా హజరయ్యారు . ఓటరు చైతన్య రథంను జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, అభివృాఎద్ధితో కూడిన సుస్థిర ప్రజాస్వామ్యాన్ని ఒక్క ఓటుతోనే సాధించుకోగలమని, అలాంటి ఓటింగ్ డే ను మనందరం పండుగలా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.2011 సంవత్సరం జనవరి 25వ తేదీన ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా ఏర్పాటైన సందర్భంగా ప్రతి సంవత్సరం ఈరోజున జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. మనదేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది తమ ప్రాణాలను తృాఎణప్రాయంగా త్యాగం చేసారని, అలాంటి దేశ అభివృాఎద్దిని ప్రజాస్వామ్య పద్దతిలో ప్రజల చేత, ప్రజల కొరకు పరిపాలనను నడిపే వ్యక్తిని చట్టబద్ధంగా ఓటు హక్కు ద్వారా ఎన్నుకోవడంలో అందరు ముందుండాలని అన్నారు. ఓటు నైతిక విలువలతో కూడిన దని, దానిని ప్రలోభాలకు,స్వలాభా ల కొరకు వినియో గించుకోకుడదని అన్నారు.జిల్లాలో అర్హులైన వారందరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా విస్తృాఎతంగా స్వీప్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు.

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ ల కొరకు హోం ఓటింగ్ విదానాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, కొన్ని చోట్ల ఓటర్లలో చైతన్యం కొరకు, వికలాంగులు తమకు కల్పించిన హోమ్ హోటింగ్ ను సద్వినియోగం చేసుకోకుండా స్వయంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయడానికే అసక్తి చూపారని తెలిపారు.ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎన్నికలు ఏ విధంగా నిర్వహించాలో భారత ఎన్నికల కమిషన్ మార్గనిర్దేశం చేస్తుండడం గొప్ప విషయమన్నారు. 16 దేశాలలో అక్కడ ఎన్నికల నిర్వహణపైన భారత ప్రజాస్వామ్యం దిశానిర్దేశం చేయడం చాలా గర్వకారణమన్నారు. ఇంతటి ఘనత గల భారతదేశంలో ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత వాతావరణంలో గత నెలలో శాసనసభ నియోజకవర్గ ఎన్నికలను నిర్వహించుకున్నామని, ఇదే స్ఫూర్తితో రాబోవు పార్లమెంట్ ఎన్నికలను జరువుకుందామని అన్నారు.పోలింగ్ నాడు ఓటువేసిన ఓటరు ఎడమచేతి చూపుడు వేలుకు వేసే సిరా భారతదేశంలో తయారవుతుంది దీనిని ఇతర దేశాలు కూడా మనదగ్గర నుండే తీసుకుటాయని తెలిపారు. ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. అదనవు కలెక్టర్ వేంకటేశ్వర్లు (రెవిన్యూ ) మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఓటింగ్ లో ముందు వరసలో వుంటున్నారని , పట్టణ ప్రాంతాలవారు , విద్యావంతులు ఓటుకు దూరంగా వుంటున్నారని , విద్యావంతుల్లో మార్పురావాలని , విద్యావంతులే గ్రామీణ ప్రాంతాలల్లో ఓటరు చైతన్యం తీసుకువచ్చి మంచిసమాజం ఏర్పడటానికి కృాఎషిచేయాలని అన్నారు భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఓటుహక్కును ఎవరు ప్రలోబాల కు, వర్ణ బేషజాల కు తావులేకుండా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల అదనవు కలెక్టరు రమేష్ మాట్లాడుతూ ఓటుహక్కును సద్వినియెగం చేసుకోవడానికి ప్రభుత్వం తరవున అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఓటు వేసేటప్పుడు ఆలోచించి వేసి అర్హులైన వారిని ఎన్నుకోవాలని అన్నారు. స్వేచ్ఛగా, బాధ్యతగా ఓటు వేయాలన్నారు. నర్సాపూర్ మండలం, చిప్పలకుర్తి గ్రామం కె జి వి బి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నుక్కడ్ నాటకానికి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి గౌరవ రాష్ట్ర గవర్నర్ గారి చేతులమీదిగా అందుకోవడం గర్వంగావుందన్నారు , విద్యార్థులకు అభినందనలు తెలిపారు , అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నవారందరితో ఓటు ప్రతిజ్ఞను చేయించారు.

జిల్లాలో వివిధ కళాశాలలో స్వీప్ కార్యక్రమాలపై నిర్వహించిన వ్యాసరచన , ఉపన్యాస , చిత్ర లేఖనం పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానంచేసారు . నూతన ఓటర్లకు ఎపిక్ కార్డులను జిల్లా కలెక్టర్ అందజేశారు. . జిల్లా అదనవు ఎస్పీ మహేందర్ , మెదక్ ఆర్ డి ఓ అంబదాస్ రాజేశ్వర్ , జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి , ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ హర్దీప్ సింగ్ , వివిధ కళాశాలల ప్రిన్స్ పల్స్ , బి ఎల్ ఓ సూపెర్వైజర్లు , బి ఎల్ ఓ విద్యార్థులు , సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నివాస ప్రాంతాల్లో హాస్టళ్లకు అనుమతులు ఇవ్వ వద్దు

## వనస్థలి హిల్స్ కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు మల్‌రెడ్డి యాదిరెడ్డి, కంచి కృష్ణమోహన్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాలనీలో జనవాసాల మధ్య ఉన్న భవనాలు, ఇళ్లను హాస్టళ్లు, మెకానిక్ షెడ్‌ల ఏర్పాటుకు అద్దెకు ఇవ్వరాదని వనస్థలి హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మల్‌రెడ్డి యాదిరెడ్డి, కంచి కృష్ణమోహన్‌లు సూచించారు. హాస్టళ్లు, మెకానిక్ షెడ్లకు అద్దెకు ఇవ్వడం వల్ల కాలనీలో డ్రైనేజీ సమస్యలు, పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయని దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వారు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాలనీలలో నిర్మితమవుతున్న కొన్ని భవనాలను భవన యజమానులు హాస్టళ్ల నిర్వహణకు అద్దెకు ఇవ్వడానికి చూస్తున్నారని జన వాసాల మధ్య ఉన్న భవనాలను హాస్టళ్ల నిర్వహణకు అద్దెకు ఇవ్వకుండా చూడాలని సంభందిత అధికారులను కోరారు. కేవలం కమర్షియల్ భవనాలను అద్దెకు ఇస్తే తమకు ఎలాంటి ఇబ్బంది లేదని, జనవాసాల మధ్య రెసిడెన్సియల్ భవనాలు అద్దెకు ఇస్తే సహించేది లేదని ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు మల్‌రెడ్డి యాదిరెడ్డి, కంచి కృష్ణమోహన్‌లు పేర్కొన్నారు. జాతి రహదారికి పక్కనే కాలనీ ఉండడం జనవాసాల మధ్య ఉన్న కొన్ని స్థలాల్లో ఇప్పటికే మెకానిక్ షెడ్లు ఏర్పాటు చేయడం వల్ల శబ్ద, వాయు కాలుష్యం ఏర్పడుతుందని వీటి ద్వారా కాలనీ వాసలు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందన్నారు. స్థల యజమానులు, భవన యజమానులు ఆలోచించి కాలనీ వాసులకు ఇబ్బందులు కలుగకుండా అద్దెకు ఇచ్చే విషయంలో ఆలోచించాలని వారు కోరారు.

# ప్రముఖ విద్యావేత్త యం.యం షరీఫ్‌కు జీవిత సాఫల్య పురస్కారం

## అభినందనలు తెలిపిన ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకృష్ణవేణి టాలెంట్ స్కూల్స్, రెయిన్‌బో స్కూల్స్ చైర్మన్ ప్రతిష్టాత్మక విద్యా రంగంలో జీవిత సాఫల్య పురస్కారాన్ని ( లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ఇన్ ఎడ్యుకేషన్ ) అందుకున్నారు. ఇటీవల జనవరి 20 న దుబాయ్‌లో జరిగిన మిడిల్ ఈస్ట్ ఏషియా లీడర్‌షిప్ అవార్డ్‌ల కార్యక్రమంలో కృష్ణవేణి, రెయిన్‌బో విద్యా సంస్థల చైర్మన్ ప్రముఖ విద్యా వేత్త యం. యం. షరీఫ్ కు విశిష్ట సేవలకు గుర్తింపుగా విద్యా రంగంలో జీవిత సాఫల్య పురస్కారం తో గౌరవించారు. విద్యా రంగానికి, విద్యాలోకానికి సుమారు మూడు దశాబ్దాలకు పైగా ఆయన చేస్తున్న కృషికి, దూరదృష్టికి, అంకిత భావానికి ఈ అవార్డు నిలుస్తుందని ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, విద్యార్దులు తల్లిదండ్రులు,




ఉపాధ్యాయులు ఆకాంక్షిస్తు షరీఫ్‌కు అభినందనలు తెలియజేశారు. ఆయన సాధించిన పురస్కారానికి మిత్రులు, సహచరులు, విద్యా రంగంలోని ప్రముఖులు పలువురు హృదయపూర్వక అభినందనలు తెలుపుతు భవిష్యత్తులో విద్యా రంగానికి సేవ చేసేందుకు ఈ పురస్కారం మరింత స్పూర్తిని ఇవ్వాలని కోరారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతా


- శివారు కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి
- యు.జి.డి పనుల పర్యవేక్షణలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని అందులో భాగంగా నిత్యం ప్రజల్లో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని శివారు కాలనీలలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయలు కల్పించేందుకు ముందుకు సాగుతున్నానని తెలిపారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోని ప్రతి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షురాలు సరస్వతి, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, వైస్ ప్రసిడెంట్ రవీందర్‌గుప్తా, జాయింట్‌సెక్రటరీ మధు, రమేష్, కార్యవర్గ సభ్యులు మనోహర్, బిక్షమయ్య, కాలనీ సభ్యులు లక్ష్మీపతి, శేఖర్, అంజిరెడ్డి, యాదిరెడ్డి, బాలకృష్ణ, పద్మ, వాణి, రుక్మిణి, కృష్ణకుమారి, కుమారి, డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సీకేవీ కుమారి సందేశం మానవీయ సమాజం!

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ఝాన్సీ కేవీ కుమారి జీవితంపై స్పష్టమైన వైఖరితో, ఎక్కడూ అయోమయం లేకుండా సత్యాలను నిఖార్సుగా తన కవిత్వంలో ఎంతో ఆవేశంతో చెప్పారు. తన భావాలను సుదీర్ఘంగా వివరిస్తూ దీర్ఘకవితలు రాసారు. ఇప్పటివరకు ఆమె 12పుస్తకాలను ప్రచురించారు. 9పుస్తకాలు ప్రచురణకు సిద్దంగా ఉన్నాయి.4వ కవితాసంకలనం–'కనిపిస్తే చెప్పవూ' (2023).హైదరాబాద్ ఆకాశవాణిలో 36యేళ్ళు సేవలు అందించారు.తాజా ఈ కవితాసంకలనంలో ఆమె కవిత్వం ఇలాసాగుతుంది... 'ఒక్కసారి కాంతితో కరచాలనం చేసి/వెలుగుతో సంధి కుదుర్చుకుంటే/ఇక ఎప్పటికీ..మన ముందూ ..వెనకా..కాంతికిరణాలసమూహాలే!నింగికెగిసిన స్వేచ్ఛా బావుటాలే!'(పేజీ40) ..అంటూ గతం కంటే వర్తమానంలో మంచి జరగాలని కవయిత్రి ఆశిస్తుంది.'తండ్రీ నీ మరణం మా గుండెను కదిలించాలి./నీ రుధిరం మాలో ప్రవహించాలి/అప్పుడే మాకు నవోదయ నవజీవనం/మా ఎదలలో మా చుట్టూ /ప్రేమ దివ్వెల మహాప్రజ్వలనం ...!!'(పే 51)..అంటూ క్రీస్తుపునరుద్ధాన పర్వదినం రోజున దైవాన్ని కవయిత్రిఝాన్సీ కేవీ కుమారి ప్రార్థిస్తుంది.' ఎండనకా సినుకనకా రేయనకా జామనకా ఆకలనకా జొరమనకా గా సూరీడుతో పోటీపడ్తూ గా మట్టిని మాణిక్యాలు జేత్తున్రే మన్నుని బువ్వగా మారుత్తున్రే గాళ్ళు నిఖార్సైన మనుసులన్నా'(పేజీ 59)..అంటూ అన్నాహజారే ఉద్యమానికి మద్దతు ఇచ్చేవాళ్ళు ఈ ఉద్యమాన్ని తమ స్వార్థప్రయోజనాలకే వినియోగిస్తారనే ప్రమాదాన్ని కవయిత్రి ఆవేశంతో ఆవేదన చెందారు."నాన్నా నేనాడపిల్లనే ..ఈడ తల్లినే..నీ నీడలా వెన్నంటే జాబిలినే..అమావాస్య బ్రతుకులకు చ ల్లని వెన్నలనే(పే104)..ఈ కవితలో ఆడపిల్ల ప్రాముఖ్యతను కవయిత్రి వివరించారు. 'మా ఉనికికే పునాది నీవే తండ్రి..నువ్వుంటే అంతటా ప్రేమ




వెలుగులే. .అప్పుడే తండ్రీ నీ రాజ్యం ఇలలో ఆవిష్కార మవుతు ంది.. కాలం క్షణం క్షణం పులకించి నేలంతా శాంతి ..సంతృప్తి ..గుభాళిస్తాయి. .ఈనవ వర్షంలో నీ రాజ్యం వచ్చును గాక స్వామి..' (పే159). .అంటూ క్రీస్తు రాజ్యం రావాలని కవ యిత్రి ఆకాంక్షిస్తుంది. దీర్ఘకాలం బాధ్యతాయు తమైన ప్రభుత్వ ఉద్యోగం, క్రీస్తు ఆత్మగా సాగిన జీవితం. .కవయిత్రిలో గొప్పతాత్విక మైన స్పష్టమైన జీవితాదార్శం ఉదయించి ంది.ఇదే కవిత్వంగా ప్రవహించింది. 42కవితలతో 'కనిపిస్తే ,చెప్పవూ..?!'కవితాసంకలనంతో మానవీ య సమాజాన్న,మనిషిని కవయిత్రి ఝాన్సీకేవీ స్వప్నిస్తున్నారు.ఆమె ఆదర్శం నిజమవడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలి!' ఝాన్సీకేవీ కుమారి సందేశం మానవీయ సమాజం!'–అనేది అక్షర సత్యం!

### మలేరియా కార్మికుడు మృతి

# ఆర్థిక సహాయం అందజేత



కాప్రా సర్కిల్ పరిధిలోని అర్బన్ మలేరియా యూనిట్ విభాగంలోని ఫాగింగ్ యూనిట్ లో విధులు నిర్వహిస్తున్న డేవిడ్ గత కొంతకాలంగా అనారోగ్య తో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్న నేపథ్యంలో బుధవారం ఆయనమరణించారు. విషయం తెలుసుకున్న ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఊదరి గోపాల్,ఆదేశాల మేరకు మృాఎతుడి కుటుంబ సభ్యులకు అంతక్రియల నిమిత్తం పదివేలతో పాటు కాంట్రాక్టర్ ప్రభాకర్ పదివేల రూపాయలు మొత్తం 20 వేల రూపాయలను ఎంటమాలజీ సర్కిల్ ఏఈ రమేష్, అధ్యక్షుడు మల్లేష్ సూచన మేరకు గ్రేటర్ హైదరాబాద్ ఎంటమాలజీ జనరల్ సెక్రెటరీ పరమేష్,మృాఎతుడి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.



### అభినందనలు

ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొ.కోదండరామ్‌ను ప్రముఖ సినీడైరెక్టర్ సూరోజు మంజుల అభినందించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకభూమిక వహించిన ప్రొ.కోదండరామ్‌కు రాజకీయపదవి దక్కడం హర్షించదగ్గపరిణామమన్నారు. సుదీర్ఘ ఎదురుచూపుకు సముచితగౌరవం అందిందని,ప్రొ.కోదండరామ్ మరిన్ని విజయాలు ,పదవులు సాధించాలని ఆమె ఆకాంక్షించారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయురాలిగా ఉన్న తాను ప్రొ.కోదండరామ్ మార్గదర్శకత్వంలో ఉద్యమం కార్యాచరణలో పాల్గొనడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. –ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

# సీసీఎల్ విద్యార్థికి సత్కారం



మంత్రి సీతక్క జీవితచరిత్ర,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి జీవితచరిత్ర వీడియోలను బచ్చలకూరసురేశ్(సిటీసెంట్రల్ లైబ్రరీ–సీసీఎల్ విద్యార్థి, చిక్కడపల్లి) ఇటీవల రూపొందించి ఆవిష్కరించాడు. రవీంద్రభారతిలో ఓటరు దినోత్సవంలో సావిత్రీబాయిఫూలే ఫౌండేషన్ ఆత్మీయంగా సత్కరిం చి,సురేశ్ ప్రతిభను కీర్తించారు. **– ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**



### అన్నదానం

చెలిమిళ్లసంతోష్,లావణ్యఅమర్‌నాథ్‌ల తండ్రి సూర్యనారాయణ వర్ధంతిని పురస్కరించుకుని సుందరయ్య విజ్ఞానకేంద్రం వద్ద అన్నదానం నిర్వహించారు.
**–ముషీరాబాద్,మేజర్ న్యూస్**

# ఓటు వజ్రాయుధం లాంటిది

**జిల్లా న్యాయమూర్తి కె. ప్రభాకర్ రావు**

ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలి.
: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనది.
: జిల్లా ఎస్పీ రూపేష్










సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ;
ఓటు వజ్రాయుధం లాంటిదని,ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతమైనదని, ఓటు హక్కు వినియోగించుకుని మంచి నాయకున్ని ఎన్నుకోవాలని జిల్లా న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు అన్నారు.14వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని ప్రాంతాల వారు,అన్ని మతాలు, అన్ని కులాల వారు సామూహికంగా జరుపుకునే పండగ ఓటర్ దినోత్సవం అన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హక్కుల తో పాటు బాధ్యతలు ఉంటాయని, మనం సక్రమంగా ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే హక్కుల కోసం అడగవచ్చన్నారు. ఓటు హక్కు వినియోగించుకుని మంచి నాయకున్ని ఎన్నుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటును వినియోగించుకోవాలని అన్నారు.ఇటీవలే తెలంగాణ శాసనసభ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించుకున్నామని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ పాల్గొనాలన్నారు. జిల్లాలో 14,24,123 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 7,08,123 మంది మహిళలు, 128 మంది థర్డ్ జెండర్ ఓటర్లు, 18-19 సంవత్సరాల యువ ఓటర్లు 43,834 మంది ఉన్నారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు చాలా గొప్పదని,2011 సంవత్సరం జనవరి 25వ తేదీన ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటైన సందర్భంగా ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఎన్నికల సంఘం ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు, సంస్కరణలను తీసుకువచ్చిందన్నారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛాయితంగా ఓటు వేసే అవకాశం ఉందని తెలిపారు. సమాజంలో మనము ఒక భాగమేనని, ఎలాంటి భయభ్రాంతులకు లోను కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. బాధ్యతలను విస్మరించకుండా హక్కుల కోసం పోరాడాలన్నారు. ఈ సందర్భంగా అతిథులు సీనియర్ ఓటర్లను, యువ ఓటర్లను శాలువాలతో సన్మానించి, మేమెంటో, ప్రశంసా పత్రం అందజేశారు. అదేవిధంగా ఉత్తమ సేవలు అందించిన బి ఎల్ ఓ లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రంగోలి పోటీలలో గెలుపొందిన వారికి మేమంటో ప్రశంసా పత్రాలను అందజేశారు.అనంతరం జిల్లా జడ్జి అందరిచే ఓటరు ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత బృందం ఓటు ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. డప్పు కళాకారులు ఇతర కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, యువత, విద్యార్థులు, కళాకారులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం సంగారెడ్డి ఐబి నుండి కలెక్టరేట్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఇట్టి ర్యాలీని జిల్లా ఎస్పీ రూపేష్ జెండా ఊపి ప్రారంభించారు.ర్యాలీలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ, జిల్లా అధికారులు, అన్ని శాఖల ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు,యువత, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణ ట్రాక్టర్ పట్టివేత



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలోని ప్రభుత్వ పనుల కోసం సంబంధిత గుత్తేదారు విజ్ఞప్తి మేరకు గాగీల్లపూర్ గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగు నుండి నాలుగు వాహనాలకు ఇసుక తరలింపునకు అధికారులు అనుమతులు జారీ చేశారు. వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించినట్టు ఎస్ఐ నరేందర్ రెడ్డి గురువారం తెలిపారు.అక్రమ ఇసుక తరలిస్తున్న వాహనంపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

# ముదిరాజులు రాజకీయంగా ఎదగాలి

-ఐక్యతతో ముందుండి పోరాడాలి
ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు తుపాకుల బాల్ రంగం



చిన్న కోడూర్,మేజర్ న్యూస్: ముదిరాజ్ లు రాజకీయంగా..విద్యాపరంగా ఎదగాలని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తుపాకుల బాల్ రంగం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ముదిరాజ్ పంక్షన్ హాల్ లో ముదిరాజ్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో అత్యధిక జనాభాలో ముదిరాజ్ లు ముందువరుసలో ఉన్నప్పటికీ రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్నారన్నారు.రాజకీయ నాయకులు ముదిరాజ్ లను ఓటు బ్యాంకుగా వాడుకుని అన్యాయం చేస్తున్నారని చెప్పారు.నేను అనే భావం లేకుండా.. మనమంతా ఒక్కటే అనే ముక్తకంఠంతో ముదిరాజ్ లు ఒక్కటై హక్కులకై పోరాడి సాధించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి అత్యధిక సీట్లు ముదిరాజ్ లమే సాధించాలని,విద్యావంతులైన ప్రతి ఒక్కరు ముదిరాజులను చైతన్యవంతలను చేయాలన్నారు. ప్రభుత్వం ముదిరాజ్ లను బీసీ- డీ నుండి బీసీ- ఏ లోకి చేర్చాలని..18 సంవత్సరాలు నిండిన ముదిరాజ్ ల కు మత్స్య సొసైటీలలో సభ్యత్వాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మల్యాల కిషన్ ముదిరాజ్, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, దూలం ముత్యం ముదిరాజ్, మేడికాయల వెంకటేశం ముదిరాజ్, జిల్లా ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం ఉపాధ్యక్షులు తుమ్మల తిరుపతి ముదిరాజ్, పుప్పాల బాలేష్ ముదిరాజ్, కొత్త శంకర్ ముదిరాజ్, బుస్సా మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక కోటి 76 లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**అతి త్వరలో 10 కోట్ల రూపాయలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనుల శంకుస్థాపన**





పటాన్ చెరు మేజర్ న్యూస్ ; ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు మండల పరిధిలోని రుదవ్రం గ్రామంలో ఒక కోటి 76 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, మహిళా సమాఖ్య భవనం, అంబేద్కర్ యువజన సంఘం, బుడగ జంగాల సంక్షేమ సంఘం భవనాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా ప్రభుత్వం అందించే నిధులతో పాటు పరిశ్రమల సహకారంతో గ్రామ పంచాయతీల భవనాలతో పాటు అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.అతి త్వరలో రుదవ్రం గ్రామంలో లాటిక్రేట్ సంస్థ సౌజన్యంతో 10 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆధునిక వసతులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని నిర్మించబోతున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి ఆదర్శంగా తీర్చిదిద్దామని, రాబోయే రోజుల్లో ప్రస్తుత ప్రభుత్వ సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.రుద్రారంలో నూతన భవనాల నిర్మాణాలకు ఒక కోటి 16 లక్షల రూపాయలు కేటాయించిన ఎం ఎస్ ఎన్ పరిశ్రమకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మ శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీటీసీలు మన్నె రాజు, హరిప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్, పంచాయతీరాజ్ డిఇ సురేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

